మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 73 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తం


### పార్టీ కేడర్‌కు సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్, (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

మిగతా 2లో..

# ఎన్నికల ముందస్తు ఫలితలన్నీ నిజమేనా ?




**మీడియా కథానాలన్నీ ముందస్తు ప్రణాళికలో భాగమేనా?**

**ఎన్ డి ఏ**

**ఇండియా కూటమి లలో గెలుపు ఎవరిదో ఈనాడే తెలిపోతుంది**

హైదరాబాద్ జూన్ 03 (ప్రజా మంటలు) : దాదాపు పది వారాల పాటు దేశంలో, రాజకీయ పార్టీలలో నెలకొన్న ఉత్సుకతకు మంగళవారం తెరపడనుంది. దేశ భవిష్యత్ ను తేల్చే సాదారణ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. కానీ ఈ ఎన్నికల ఫలితాలను ముందస్తుగా సర్వేల ద్వారా అంచనా వేసిన అన్నీ మీడియా, సర్వే సంస్థలు ప్రధాని మోడి మళ్ళీ తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి రానున్నారని తేల్చి చెప్పాయి. మొదటి నుండి జాతీయ మీడియా సస్థలు, సర్వేలు ఎన్ డి ఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాదిస్తుందని చెపుతున్నాయి. చివరికి పోటీ చేయక పోయిన, సీట్లు గెలుస్తుందని చెప్పే దశకు ఈ సర్వేలు వెళ్ళాయి.

దేశ ప్రధాని నరేంద్ర మోడి మూడవ సారి ప్రధాని కావడం ఖాయమని, బిజేపి పార్టీ పూర్తిగా నమ్ముతుంది. అలాగే ప్రధాని మోడి స్వయంగా 400 లకు పైగా సీట్లు గెలుస్తామని, అందులో బిజేపి స్వయంగా 370 సీట్లు గెలుస్తామని ప్రకటించారు. అదే అంశాన్ని ఎన్నికలకు




## ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

### ఈ ఎన్నికల్లో ఓటేసిన 64.2 కోట్ల మంది భారతీయులు

### ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన ఇసి

### 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగం

### మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### తెలంగాణ హైకోర్టులో సుమోటో విచారణ



హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెలంగాణ హైకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. పలు పత్రికల్లో వరస కథనాలు రావడంతో ఈ మేరకు స్పందించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ అధికారులు ప్రభాకర్ రావు, భుజంగరావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. భారాస మూడోసారి అధికారంలోకి రావడానికి తామంతా కలిసి పలువురు రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఇటీవలే పోలీసుల వాంగ్మూలంలో భుజంగరావు వెల్లడించారు.

## దేశంలో విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు

### పలుప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు

### తెలుగు రాష్ట్రాల్లో కురవనున్న వానలు



2లో..

### తెలంగాణలో కౌంటింగ్‌కు

## పక్కాగా ఏర్పాట్లు

### ఉదయం 8గంటలకు కౌంటింగ్ మొదలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసారు. మంగళవారం తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉదయం 8 గంటలకు కౌంటిగ్ స్టార్ట్ అవుతుంది. 17 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 34 ప్రదేశాల్లో కౌటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెలంగాణలో 49 మంది అజర్వర్ల, 2440 మైక్రో అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించింది. వీళ్లకు సహాయం చేసేందుకు పదివేల మంది సిబ్బందిని ఈసీ నియమించింది. వీళ్లతోపాటు మరికొందర్ని అదనంగా నియమించారు. అవసరమైనప్పుడు వారి సేవలను కూడా వినియోగించుకుంటారు.


మిగతా 2లో..

## సిఎం రేవంత్ సచివాలయ ఎంట్రీ మార్పు

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ ద్వారాం మారనుంది. సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతున్నారని తెలుస్తోంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందని తెలుస్తోంది.. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలియవచ్చింది. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పటికే తెలంగాణ గీతం, చిహ్నం.. తెలంగాణ తల్లి, టీఎస్ నుంచి టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. సీఎం చేస్తున్న ఈ మార్పులతో బీఆర్ఎస్ హయాంలో సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు చేసిన మార్పులను మళ్లీ తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సీఎం ఎవరైనా సరే ఇలా వాస్తు మార్పులు, చేర్పులు మామూలే. బీఆర్ఎస్ ఓటమి చవిచూసిన తర్వాత కూడా తెలంగాణ భవన్‌కు కేసీఆర్ మార్పులు చేసిన విషయం తెలిసిందే.



## ప్రజా నాడి




## హైదరాబాద్‌తో తెగిన రాజధాని బంధం

### జూన్ 2తో ముగిసిన ఉమ్మడి ఒప్పందం



హైదరాబాద్, జూన్ 3 (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ బంధానికి తెరపడింది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 5 ప్రకారం జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణకు 10 ఏళ్లపాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించింది కేంద్రం. ఆ గడువు పూర్తి కావటంతో తెలంగాణకు ఇక నుంచి హైదరాబాద్ శాశ్వత రాజధానిగా ఉండనుంది. అయితే విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత

మిగతా 2లో..

## కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు

### లిక్కర్ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం

### ఛార్జిషీటులో పేర్కొన్న ఇడి



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది. మరోవైపు ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను జులై 3 వరకు న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో కీలక అంశాలను కోర్టు ముందు ఉంచింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఈ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. రూ. 100 కోట్ల

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# దేశంలో విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు

## పలుప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు

## తెలుగు రాష్ట్రాల్లో కురవనున్న వానలు

హైదరాబాద్,జూన్3 (ప్రజా మంటలు): దేశంలోకి నైరుతి రుతుపవనాలు ముందే ప్రవేశించడంతోపాటు చాలా వేగంగా దేశం నలువైపులా విస్తరిస్తున్నాయి. వీటి ప్రభావం అప్పుడే తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవడంతోపాటు వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత నెల 30న కేరళను తాకిన రుతుపవనాలు... కర్ణాటక మీదు గా రాయలసీమలోకి ప్రవేశించాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం హైదరాబాద్ తోపాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది. కేరళ లోకి ముందగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు కర్ణాటక మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. చాలా రోజుల తర్వాత జూన్ 1, 2 తేదీల్లోనే రుతుపనాలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభించడానికి రుతుపవనాలు రాక ఎంతో ఆవశ్యకం. రాయలసీమ జిల్లాల్లోకి ప్రవేశించిన రుతుపవనాలు క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తు న్నాయి. దీని ప్రభావంతో ఏపీలోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాయలసీమలోకి రుతుపవనాల రాకతో తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆదివారం మొత్తం మబ్బులు పట్టి చిరుజల్లులు కురిశాయి. హైదారాబాద్ లో అయితే భారీ వర్షమే కురిసింది. ల్గ÷రుతి రుతుపవనాల రాకను పురస్కరించుకుని తెలంగాణ జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అసిఫాబాద్ జిల్లా వాంకిడిలో ఈదురుగాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలో పిడుగుపడి చెట్లు నేలకూలాయి. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఆదివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించడంతోపాటు తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలకు, కర్ణాటక, ఏపీలోకి ప్రవేశించాయి. రతుపవనాల రాకతోనే తొలకరి జల్లులు కురిసి...రైతులు సాగుకు సిద్ధమవుతుంటారు. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు దకిణ భారతదేంలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు కారణమవుతాయి. వీటి రాకతో సకాలంలో వర్షాలు కురవడంతోపాటు.... నదులు, రిజర్వాయర్లు నిండిపోతాయి. అందుకే రైతులు నైరుతి రుతుపవనాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుంటారు. సకాలంలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తుండటంతో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విత్తన దుకాణాల వద్ద రద్దీ భారీగా పెరిగింది.

**తెలంగాణలో ప్రవేశించిన రుతుపవనాలు**

**మూడ్రోజుల పాటు భారీ వర్షాలు**

తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నాగర్‌కర్నూల్, గద్వాల్, నల్గొండలో ప్రవేశించడంతో పాటు రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయి. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణకు రుతుపవనాలు వస్తుంటాయి. ఈ ఏడాది వారం రోజుల ముందే వీటి ఆగమనం జరిగింది. ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని చెప్పారు. మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు రావచ్చని తెలిపారు. అలాగే దేశంలో నైరుతి రుతుప వనాలు చురుగ్గా కదులుతున్నాయి. నాలుగు రోజుల క్రితం మే 30న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు ఆదివారం కర్ణాటక మీదుగా ఏపీలోని రాయలసీమలోకి ప్రవేశించాయి. సోమవారం తెలంగాణను తాకాయి. ప్రస్తుతం తెలంగాణలో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ సారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో పలుచోట్లతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్,జిల్లాలతో పాటు...రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

## తెలంగాణ హైకోర్టులో సుమోటో విచారణ

ఈ విషయంపై పత్రికల్లో వెలువడిన కథనాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. గతంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో హైకోర్టు న్యాయమూర్తి ఫోన్‌ను సైతం ట్యాప్ చేసినట్లు భుజంగరావు అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. వాటిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం సుమోటోగా స్వీకరించింది. మంగళవారం మధ్యాహ్నం ఈ పిటిషన్‌ను ధర్మాసనం విచారించనుంది.

## కంట్రాక్టర్ల కోసం జగన్ అప్పులు

## 4వేల కోట్లపై ఆంక్షలు విధించాలి

## కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చన్న లేఖ

అమరావతి,జూన్3(ప్రజా మంటలు): తమ అనుంగ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఇష్టానుసారం అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘంనకు లేఖ రాశారు. ఈ మేరకు ఆయన లేఖను విడుదల చేశారు. అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీకే దాటివేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది చేసిన అప్పుల్లో ఎక్కువ శాతం అప్పులు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే చేశారని తెలిపారు. చేసిన అప్పులను బినామీ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్.బి.ఐ ప్రకటన ఆధారంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.4,000 కోట్ల అప్పులకు ధరఖాస్తు చేసిందని పేర్కొన్నారు. ముందు బిల్లులు ముందే చెల్లించాలన్న సిఎఫ్ఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇప్పుడు తెస్తున్న రూ.4 వేల కోట్లు అప్పులు సైతం కాంట్రాక్టర్లకు చెల్లించాలని చూస్తున్నారని తెలిపారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల రానున్న నేపథ్యంలో అధికారం కోల్పోతున్న ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎటువంటి అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు. ఇష్టానుసారం అప్పులు చేసేందుకు సహకరిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్న డిమాండ్ చేశారు.

## కర్నాటక నుంచి భారీగా మద్యం తరలింపు

## మద్యంతో పాటు మారణాయుధాలు స్వాధీనం

చంద్రగిరి,జూన్3(ప్రజా మంటలు): కర్ణాటక రాష్ట్రం నుండి టెంపో ట్రావెలర్ వాహనంలో కర్ణాటక మద్యాన్ని తిరుపతికి తరలిస్తుండగా పట్టుబడింది. సోమవారం చంద్రగిరి సీఐ ఎం రామయ్య ఆధ్వర్యంలో చంద్రగిరి జాతీయ రహదారి వద్ద చంద్రగిరి పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా తనిఖీలు చేస్తుండగా కర్ణాటక భారీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనంలో మరణాయుధాలు ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. దీంతో మద్యం, మరణ ఆయుధాలు ఎవరు తీసుకురమ్మంటే తీసుకొచ్చారు..? ఎందుకోసం తీసుకొచ్చారు..? ఎక్కడికి తరలిస్తున్నారు..? అనే కోణంలో చంద్రగిరి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తిరుపతిలో మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా హింసాత్మక దాడులు చేపట్టేందుకు కుట్రలో భాగంగానే ఈ తరలింపులు జరుగుతున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకు ముందుగానే భారీగా తిరుపతికి కర్ణాటక మద్యం, తరలించారేమోనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తిరుపతి జిల్లా పోలీసులు ఇంకా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద, చంద్రగిరి నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ.. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పోలీసులకు చాలెంజ్గా మారింది. పూర్తి వివరాలను చంద్రగిరి పోలీసులు మీడియా సమావేశం ద్వారా వెల్లడించనున్నట్లు సిఐ రామయ్య తెలిపారు.


# ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని.. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు.

గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడించారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం.

ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్లకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల పక్రియ ఇదే. 1.5కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మొత్తం అక్కడ 58.58శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2019లో ఈ సంఖ్య రూ.3,500కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ-విజిల్ యాప్‌లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం. ఇందులో 87.5శాతం వాటికి 100 నిమిషాల్లోపే పరిష్కారం చూపాం. డీప్‌ఫేక్ వీడియోలను నిలువరించాం. ఇక, జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపుపై ఈసీ స్పందించారు. కౌంటింగ్ పక్రియ చాలా పటిష్ఠంగా జరగనున్నట్లు తెలిపారు.

# ఎన్నికల ముందస్తు ఫలితలన్నీ నిజమేనా ?




ముందునుండి బిజేపి అధినాయకులు అమిత షా, జే పి నడ్డా లాంటి వారు కూడా తమ ప్రచారంలో వాడుకోవన్నారు.

ఏడు దశలలో జరిగిన ఎన్నికల్లో ప్రతి దశలో బిజేపి పార్టీకి ఎదురుదెబ్బ తగులుతుందని, అనుకొన్నాన్ని సీట్లు రావడం కష్టమనే అన్నీ వార్తా సంస్థలు, సామాజిక మాధ్యమాలు అంచనా వేశాయి. కానీ ప్రతి దశలోనూ ప్రధాని ఎన్నికలను హిందుత్వ ఏజండా తో ముందుకు తీసుక వెళ్లి, ముస్లింలకె ఇండియా కూటమి మద్దతు ఇస్తూ, హిందువులకు అన్యాయం చేస్తుందని ప్రచారరం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకుల భాష పూర్తిగా దిగజారిపోయిందని, గతంలో ఎన్నడూ లేనంత దూషణాలతో ఎన్నికలు ముగిశాయి.

**తమిళనాడులో కాంగ్రెస్ కు 13-15 సీట్లు**

తమిళనాడు రాష్ట్రంలో మొత్తం 39 సీట్లు ఉండగా, కాంగ్రెస్ పార్టీ 9 స్థానాలకు పోటీ చెటున్ది. కానీ ఇండియా ఆక్సిస్ సర్వేలో 13-15 సీట్లు గెలుస్తుందని చెప్పింది. తమిళనాడులో బిజేపి ఈసారి తప్పకుండా 2-5 సీట్లు గెలుస్తుందని కూడా చెపుతున్నాయి. తమిళనాడు, కేరళలో బిజేపి తన వోట్ల శాతం పెరుగుతుందని ముందునుండి అందరూ అనుకొంటున్నారు. కానీ సీట్లు మాత్రం ఈ రెండు రాష్ట్రాలలో రావని అనుకొనుతున్నారు. కానీ సర్వే సంస్థలు మాత్రం బిజేపికి 5 నుండి 7 సీట్లు రావచ్చని చెప్పడాన్ని అందరూ ప్రశ్నిస్తున్నారు.

**బీహార్ లో 5 పోటీ చేస్తే 6 సీట్లు గెలుస్తారా?**

బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి లోని భాగస్వామి అయిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ లోక్ జనశక్తి(ఎల్ జే పి) పార్టీ 2019 లో 6 సీట్లకు పోటీ చేసింది. కానీ ఈసారి మారిన రాజకీయ సమీకరణాలలో భాగంగా, 5 సీట్లకు మాత్రమే పోటీ చేస్తుంది. కానీ సర్వేలో ఎల్ జే పి 6 సీట్ల వరకు గెలిచే అవకాశం ఉందని ప్రకటించడం సర్వేలలోని డొల్లతనాన్ని తెలియజేస్తుంది.

ఇలా పోటీ చేయకున్నా సీట్లు గెలుస్తుందని చెప్పడం వల్ల సర్వే సంస్థల అంచనాల విషయంలో సందేహాలు నెలకొంటున్నాయి. అలాగే దాదాపు అన్నీ సర్వే సంస్థలు 350 నుండి 416 సీట్ల వరకు ఎన్డీఏ గెలుస్తుందని ప్రకటించడం అనుమానాలకు తావిస్తుంది. బిజేపి కి వచ్చే వోట్ల శాతానికి, సీట్ల శాతానికి పొంతన లేని విధమైన అంచనాలు ఇవ్వడం అనేది ముందస్తుగా బిజేపిటో కుమ్మక్కై, ఈ అంచనాలను విడుదల చేయడం, ప్రతిపక్షాలను మానసికంగా దెబ్బతీయడానికే ననే ప్రచారం ఉండి. ఏమైనా ఈ ప్రజాస్వామ్య పండగ కూడా వంచన క్రీడా గా మారిపోతుందా అనే సందేహం కలుగుతుంది. దేశ భవిష్యత్ ను తీర్చిదిద్ది, ప్రజాస్వామ్య పరిరక్షణకు అనుకూలమైన ఫలితాలు రావాలని అందరూ ఆశిస్తున్నారు.

## హైదరాబాద్‌తో తెగిన రాజధాని బంధం

ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించినప్పటికీ.. అమరావతి కేంద్రంగానే పాలనను కంటిన్యూ చేశారు. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించారు. రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్ని భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పదేళ్ల తర్వాత కూడా కొనసాగించాలనే అంశంపై రాజకీయ పార్టీలు ఏపీ స్పందించలేదని ఎక్స్ వేదికగా జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇక ఆ దేవుడే ఏపీని ఆదుకోవాలని లక్ష్మి నారాయణ అన్నారు.మరోవైపు మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో 10 సంవత్సరాలు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో ఎపిలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం అమరావతిని నిర్మిస్తే సమస్య తీరుతుంది. లేదా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే..విశాఖ రాజధాని కానుంది. ఇందులో ఏది జరుగబోతోందన్నది నేటి ఫలితాలను బట్టి తేలనుంది.

## కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు

ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు చెప్పింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని ఈడీ పేర్కొంది. అయితే శరత్ చంద్రారెడ్డి , అమిత్ అరోరా, అరుణ్ పిళ్ళై, మనీష్ సిసోడియా, మాగుంట రాఘువరెడ్డి , మాగుంట కంపెనీ అగ్రో ఫోమ్స్‌లను చార్జ్‌షీట్‌లో చేర్చింది. మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత 'జై తెలంగాణా, జై భారత్' అంటూ నినాదాలు చేశారు. కవిత కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.. అయితే కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ దాఖలు చేసిన ఏడో చార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు ఆమె కస్టడీని జులై 3 వరకు పొడిగించింది. అయితే చార్జ్ షీట్ లో ఈడీ సంచలన విషయాలు బయటపెట్టింది. లిక్కర్ స్కాంలో రూ. 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ. ఇందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని పేర్కొంది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని.. 292 కోట్ల నేరంలో ఆమె పాత్ర ఉందని చార్జ్ షీట్ లో ఈడీ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనకు ముందు వెనక పలుసార్లు విజయ్ నాయర్ తో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారని ఈడీ తెలిపింది. సౌత్ గ్రూపు నుంచి వచ్చిన 100 కోట్ల రూపాయల ముడుపులను గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఖర్చు చేసింది. ఇండో స్పీరిట్స్ కంపెనీలో సౌత్ గ్రూప్ 65శాతం వాటా. కవిత పాత్రపై ఇప్పటికే అరెస్టు అయిన నిందితుల వాంగ్మూలాలను తీసుకున్నాం. ఢిల్లీ లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ముఖ్యమంత్రి కేజీవ్రాల్ మనీశ్ సిసోడియాలతో కవిత పలు సార్లు మాట్లాడింది. లిక్కర్ వ్యాపారంలో విజయ్ నాయర్ సౌత్ గ్రూప్‌కు కోఆర్డినేటర్ గా వ్యవహరించాడు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఆధారాలను ధ్వంసం చేసింది. విచారణ సందర్భంగా కవిత తప్పుడు సమాచారం ఇచ్చారు. 9 ఫోన్ లను ఈడీకి కవిత ఇచ్చారు. ఈ క్రమంలో పొలిటికల్ షో చేశారని చార్జ్ షీట్ లో తెలిపింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 44, 45 కింద సప్లమెంటరీ ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 17 ప్రకారం తెలంగాణ, ఢిల్లీ, ఏపీ, మహారాష్ట్ర, పంజాబ్,హర్యానా, తమిళనాడు , ఇతర ప్రాంతాల్లో 24 స్థానాల్లో సోదాలు నిర్వహించాం. ఇప్పటి వరకు లిక్కర్ స్కాంలో 18 మందిని అరెస్ట్ చేశాం. మొత్తం 49 మందిని విచారించామని ఈడీ పేర్కొంది. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌లను కూడా అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. దీంతో పాస్ పోర్టు సరెండర్ చేయాలంటూ నిందితులను కోర్టు ఆదేశించింది. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన చరణ్ ప్రీత్ కేసు విచారణను జులై 3వ తేదీకి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది.

**తెలంగాణలో కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాటు**

తెలంగాణలో ఎక్కువ రౌండ్లు చొప్పదండి, దేవరకొండ యాకూత్పుర లో ఉన్నాయి. అక్కడ 24 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది. అతి తక్కువ ఆర్మూర్, అశ్వరావుపేట, భద్రాచలంలో ఉన్నాయి. ఈ కేంద్రాల్లో కేవలం 13 రౌండ్లలోనే కౌంటిగ్ పూర్తికానుంది. ఈసారి తెలంగాణలో దాదాపు మూడు లక్షల వరకు పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. చేవెళ్ల, మల్కాజ్‌గురిలో వీటిని లెక్కిస్తారు. ద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంది ఎన్నికల సంఘం. ప్రతి కేంద్రంలో సీసీకెమెరాలతో నిఘా పెట్టింది. స్టాం÷-రగ్ రూమ్ నుంచి కౌంటింగ్ సెంటర్ వరకు ఈవీఎంలు తరలించేటప్పుడు కూడా సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందని. దీంతోపాటు 12 బృందాల కేంద్ర బలగాలతో సెక్యూరిటీ ఏర్పాటు చేసింది.

## ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తం

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలి. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలి. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి. అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్ల కొత్త రికార్డు

## భారీ లాభాలు నమోదు చేసిన సూచీలు

ముంబయి,జూన్3((ప్రజా మంటలు):

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. మళ్లీ మోదీ ప్రభుత్వం ఖాయమన్న ఎగ్జిట్ పోల్ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లలో జోష్ కనిపించింది. ఉదయం లాభాలతొఓ మొదలై భారీ లాభాలతో ముగించాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్ధలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.71 డాలర్ల వద్ద కొనసాగు తుండగా.. బంగారం ఔన్సు ధర 2,349 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోమవారం నాటి ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగులు తీశాయి. ఆ గ్రూప్‌నకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలూ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్ అత్యధికంగా 16 శాతం మేర లాభపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 10.61, అదానీ ఎనర్జీ సొల్యూషనస్ 9.15 శాతం చొప్పున లాభపడ్డాయి. మిగిలిన స్టాక్స్ కూడా 3–8 శాతం మధ్య లాభపడ్డాయి.

## ఖమ్మంలో పకడ్బందీగా ఏర్పాట్లు

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం,జూన్3 (ప్రజా మంటలు):





లోకసభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ లతో కలిసి పరిశీలించారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్ లలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమిషన్ నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కౌంటింగ్ విధుల నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద ఒక్కో టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో పరిశీలకులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని ఆయన తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 20 రౌండ్లు, పాలేరు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లు, మధిర లో 19, వైరాలో 18, కొత్తగూడెం లో 18, అశ్వారావుపేట సెగ్మెంట్ లో 13, పోస్టల్ బ్యాలెట్ ఇటిపిబిఎస్ లతో కలిపి 2 రౌండ్లలో కౌంటింగ్ పూర్తికానున్నట్లు ఆయన అన్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు అన్ని కౌంటింగ్ హాళ్లలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆ÷–లనైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, జి. గణెళిష్, ఎల్. రాజేందర్, మధు, తహసిల్దార్ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్,జూన్3(ప్రజా మంటలు):

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పెడ్లర్లను సమూలంగా నిర్మించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతోంది. టాస్క్ ఫోర్స్, పోలీసు సిబ్బంది రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు.వాహనాలను ఆపి మరీ తనిఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూకట్ పల్లి పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ లో డ్రగ్స్ అక్రమ రవాణాదారులను పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ తీసుకొచ్చి సొమ్ముచేసుకుంటున్న షేక్ ఫరూఖ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 4.1 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



# కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన మండిపడ్డ బాల్క సుమన్

మంచిర్యాల,జూన్3(ప్రజా మంటలు):

రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన కొనసాగుతుంది అని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ దాడిలో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్‌ను బాల్క సుమన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. పగలతో, కక్షలతో కూడిన పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాకేష్‌పై హత్యాయత్నానికి ప్రయత్నించిన గుండాలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హత్య రాజకీయాలపై కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. కార్యకర్తలను కడుపున పెట్టుకొని కాపాడుకుంటాం. వారి జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని బాల్క సుమన్ తేల్చిచెప్పారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండండి

## ఏజెంట్లతో మరోమారు టెలి కాన్ఫరెన్స్‌లో బాబు

అమరావతి,జూన్3(ప్రజా మంటలు):

కౌంటింగ్ కేంద్రాల్లో తెదేపా, జనసేన, భాజపా కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని తెదేపా అధినేత చంద్రబాబు సూచించారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఓటూ కీలకమేనని గుర్తుంచుకోవాలన్నారు. లెక్కింపు గురించి ఏదైనా అనుమానం వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు ఇవ్వాలి. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైకాపాకు సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలు పడ్డాయి. ఓటమి తట్టుకోలేక ఆ పార్టీ నేతలు హింసకు పాల్పడే ప్రమాదం ఉంది. కూటమి ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు. అన్ని రౌండ్ల లెక్కింపు పూర్తయ్యేవరకు బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నంబర్ ప్రకారం సీల్‌ని, పోలైన ఓట్లను, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లను సరిచూసుకోవాలి. ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్లు లెక్కిస్తారు అని ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# రేవంత్ ఎప్పటికీ ఉద్యమకారుడు కాడు

## కెసిఆర్ మాత్రమే తెలంగానకు రక్ష

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట,జూన్3(ప్రజా మంటలు):

రేవంత్ రెడ్డి సీఎం కావచ్చు.. కానీ ఎన్నటికీ ఉద్యమకారుడు కాలేడని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ద్రోహీగానే చరిత్రలో మిగిలిపోతాడే తప్ప.. ఏనాటికీ ఉద్యమకారుడు కాలేడని విమర్శించారు. ఉద్యమకారులన్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీశ్‌రావు.. జెండా ఆవిష్కరించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం స్వరాష్ట్ర పోరాటం చేశామని గుర్తు చేశారు. ఎలాంటి ఆశలు లేకుండా, ఎలాంటి ఆకాంక్షలు లేకుండా, ప్రజల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం, దశాబ్దాల కలను నిజం చేయడం కోసం పనిచేసిన వారందరినీ గుర్తుచేసుకోవడమే ఈ దశాబ్ది ఉత్సవాల్లో నిజమైన పండగ అని హరీశ్‌రావు అన్నారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన జిల్లా నేతలను గౌరవించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్ణయించడం హర్షనీయమని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో ప్రతి ఒక్కరూ ఉద్యమకారులే అని.. ప్రతి ఒక్కరినీ సన్మానించుకోవాలని తెలిపారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన పత్రికా ప్రకటనల్లో ఎక్కడా జై తెలంగాణ అని లేదని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ప్రకటనల్లో జై తెలంగాణ.. జైజై తెలంగాణ అని కచ్చితంగా ఉండేదని గుర్తుచేశారు. ఆరోజు సమైక్య పాలనలో జై తెలంగాణ మాటను నిషేధించారని తెలిపారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ పదం మాయమైందని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ సోయిని ఖతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కుల కోసం, ప్రయోజనాల కోసం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.



# పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

## 13మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

భోపాల్,జూన్ 3 (ప్రజా మంటలు):



మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర ప్రమాదం సంభవించింది. పెళ్లి బృందంతో వెళు_న్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో 13 మంది మృతి చెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని భోపాల్ తరలించినట్లు అధికారులు తెలిపారు. రాజస్థాన్‌లోని మోతీపురాకు చెందిన 30 మంది మధ్యప్రదేశ్‌లోని కులంపూర్‌లో జరిగే పెళ్లికి ట్రాక్టర్‌లో బయలుదేరగా.. రాజ్ గఢ్ జిల్లాలోని పీప్ లోడీ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఎంపీ సీఎం మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో రాజ్ గఢ్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రి నారాయణ్ సింగ్ సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని సీఎం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని వెల్లడించారు. అటు, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ కూడా ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. అక్కడి అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

## ఉత్సవాలకు సౌకర్యాలు కల్పించాలని వినతి

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ముది రాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఈనెల 13 గురువారం జరిగే కార్యక్రమంకు భక్తులకు అసౌకర్యం కలుగకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు, చలువ పందిర్లు , దారి పొడవునా మొరం పోసి భక్తులకు అన్ని ఏర్పాట్ల చేయాలని ముది రాజ్ సంఘం సభ్యులు మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ స్థానిక నివాసంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో నీలం పెద్దులు, జిల్లా అధ్యక్షులు జంగిలి రాజేష్, పట్టణ అధ్యక్షులు కట్ట గంగాధర్, కొక్కు రాజేందర్, నారవేని హరికృష్ణ, ఈరవెని ప్రణయ్, జైనపురం రమేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ జూన్ 03 (ప్రజామంటలు):



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చక స్వాములు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో గంటల తరబడి క్యూలైన్ భక్తులు వేచి చూశారు. ధర్మ దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

# జూపల్లిని మంత్రి పదవి నుంచి తొలగించాలి

## బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

వనపర్తి,జూన్3(ప్రజా మంటలు):

జూపల్లి కృష్ణారావుని మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని, రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరపాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా ప్రాంతాలు జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయ ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీపల్లి గ్రామంలో బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11రోజులు అవుతున్నా నేటికి హంతకులను పట్టు కోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో రెండు హత్యలు, ఒక హత్యాయత్నం, దాడులు పెరిగిపోయాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పేగులు తీసి మెడల వేసుకుంటా, ఇతర పార్టీ నాయకులను బొంద పెడుతా వంటి మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయాలని హితవు పలికారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన జెట్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాలలో విష సంస్కృతిని తెచ్చిందే సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి విజయం ప్రజస్వామ వ్యవస్థకు స్ఫూర్తి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేకున్నా రాజకీయ ప్రలోభాలకు తెరతేసి అభ్యర్థిని నిలిపిన ఘనత రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం, అంత మాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తాం, బొంద పెడతాం అని రేవంత్ రెడ్డి మాట్లాడే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తామన్నారు. 25 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, 14 ఏండ్ల పోరాట పటిమ, 10 ఏండ్లు అధికారంలో రాష్టాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్‌ది. అలాంటి బీఆర్ఎస్ పార్టీని(ఃఖా) వంద మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా ఏమీ చేయలేర న్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని చెరిపేయాలన్న కుట్రను ప్రజలు తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టి హామీలు అమలు చేయాలని హితవు పలికారు.



# అభివృద్ధి ఎజెండా ముందుకు సాగాలి !

దేశంలో ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. కేంద్రంతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఎవరు అధికారంలోకి రాబోతున్నారో అంచనా వేశాయి. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఫలితాలు ఆదివారమే వెలవడ్డాయి. మొత్తంగా ఐదేళ్ల క్రతువు మంగళవారంతో ముగియనుంది. ఫలితాల అనంతరం కొత్త ప్రభుత్వాలు ఏర్పడడం, రాజీలు, బేరసారాలు యధావిధిగా సాగనున్నాయి. అయితే రాజకీయ పార్టీలకు గానీ అధికారం చేపట్టిన పార్టీలకు గానీ దేశం అభివృద్ధి విషయంలో నిర్దిష్ట లక్ష్యం లేకుండా పోతోంది. తాయిలాలు, ప్రకటనలు, పంపకాలు, హామీలతో ఐదేళ్ల కాలం గడిపేస్తున్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పార్టీలు, పాలకులు తమ మనుగడను సాగిస్తున్నారు. ఇది స్వాతంత్ర్యానంతరం వచ్చిన మార్పులు. దేశం ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఎప్పటినుంచో చర్చ జరుగుతూనే ఉంది. దేశంలో రాజకీయంగా విప్లవం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మేధావుల సైతం తమ గళం వినిపిస్తూనే ఉన్నారు. అనేక అంశాల్లో ప్రజలు లేదా మేధావుల చర్చలకు పాలకులు ప్రాధాన్యం ఇవ్వండ లేదు. ప్రశ్నించే వారిని చట్టం ముందు దోషిగా నిలబెడుతున్నారు. రకరకాల కేసులతో వేధిస్తున్నారు. అందుకే మూసపద్ధతిలో పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమయ్యింది. ప్రపంచంతో పోటీపడే తత్వం రావాలి. కొత్త ఆవిష్కరణలు రావాలి. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో అవకాశాలు పెరగాలి. ప్రజల్లో కులమత, వర్గవిభేదాలు సమసిపోవాలి. కుటాల కుంపట్లు రాజేసే పద్ధతిని పాలకలు వీడాలి. దేశంలో ఉన్న ప్రజలను కేవలం ఉన్నవారు, లేనివారుగా గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇవన్నీ కూడా ఆచరణ సాధ్యమయ్యేవే. కానీ పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం పెట్టిన పథకాలు తప్ప ప్రజలను ఉద్ధరించేందుకు ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదు. తెలంగాణలో అమలయిన రైతుబంధు పథకం గురించి గొప్పలు చెప్పిన కెసిఆర్..దీనివల్ల ఎన్ని వేలకోట్లు దుబారా అయ్యాయన్న విషయం గురించి కేసిఆర్ మాట్లాడడం లేదు. పెద్ద రైతులకు,పెత్తందార్లకు కూడా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును అప్పనంగా దానం చేసిన తీరు వల్ల రాష్ట్రం అప్పులకుప్పగా మారింది. దశాబ్ది ఉత్సవాల వేళ కేసిఆర్ తన అక్కసును వెళ్లగక్కారే తప్ప దీనికి సమాధానం ఇవ్వలేకపోయారు. అలాగే దళితబంధు ఎంతగా దుర్వినియోగం అయ్యిందో ప్రారంభంలోనే తేలింది. ఉచితంగా పదిలక్షల పందేరంగా కాకుండా దళితులకు ఉపాధి చూపాలి. వారికి విద్యావైద్య రంగాలను చేరువ చేయాలి. ఈ రెండు పథకాల వెనకా ఓట్ల లక్ష్యం ఉంది. దీన్ని కెసిఆర్ కాదనగలరా చెప్పాలి. ఎపిలో కూడా ఇలాంటి పథకాలు మరింత జోరుగా సాగాయి. ఎన్నికల్లో విజయం కోసం అంతుకుమించి అని చంద్రబాబు హామీలు గుప్పించాలరు. ఇవన్నీ ఇప్పుడు సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక రూపాయికి కిలోబియ్యం ఎంతగా దుర్వినియోగం అవుతున్నదో చెప్పాల్సిన పనిలేదు. దీనిపైనా చర్చించాలి. కిలోరూపాయి బియ్యం పథకం కొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్నారు. రూపాయి బియ్యం దుబారాపై చర్చించడం లేదు. దుబారా, ఓట్ల పథకాలపై ముందు దేశంలో చర్చ సాగాలి. వాటి మంచిచెడులపై ప్రజల్లో చర్చ పెట్టాలి. అప్పుడే నేతలు చెప్పే ప్రతి అంశానికి విలువ పెరుగుతుంది. ఇకపోతే ఎన్నికలే లక్ష్యంగా పదవి చేపట్టిన నాటినుంచి జగన్ బటన్ నొక్కుడులో బిజీగా ఉన్నారు. ప్రజలను ఆదుకోవడం వేరు..పంచడం వేరు అన్నది జగన్ గుర్తించడంలేదు. అయితే ఇవన్నీ జగన్‌కు తెలియకుండా చేస్తున్నారని మనం అనుకోవడానికి లేదు. ఆయన లక్ష్యం కూడా ఎన్నికలే కనుక పందేరాలు సాగించారు. ఇప్పుడు ప్రజలు వీటిపై చర్చ చేయాల్సి ఉంది. ఎన్నికల ఫలితాలు వస్తున్న వేళ..ఇలాంటి దుబరాలను చర్చించి, ప్రజల తక్షణ అవసరాలను గుర్తించి పాలకులు తమ విధానాలు మార్చుకోవాలి. విద్య,వైద్య రంగాలను బలోపేతం చేయాలి. ఉపాధి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. సకాలంలో ధాన్యం కొనాలి. రైతులకు ప్రయోజనం కలిగించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ఉన్న వనరులను వినియో గించు కునే క్రమంలో అందుకు అసవరమైనా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఉచిత పథకాలను పక్కన పెట్టి మాట్లాడాలి. అందువల్ల కులాలు, మతాల జోలికి పోకుండా కేవలం వ్యక్తుల ఆర్థికస్థితిగుతులు, సామాజిక స్థితిగతులు ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా పథక రచన సాగాలి. నిజంగానే దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. సార వంతమైన నేలలు ఉన్నాయి. సిరులు పండించే సత్తా ఉంది. అయినప్పటికీ ప్రజలకు వాటిని అందించ లేని దుస్థితిలో భారత దేశ పాలకులు ఉన్నారు. కావాల్సినంత నీరు, కరెంటు ఉన్నప్పటికీ ఇంకా వాటికి నోచుకోని గ్రామాలు, పట్టణాలు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఇంకా ప్రజలు నీరు, కరెంటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. దీనిపై ఎవరో ఒకరు నిలదీయాల్సిన అవసరముంది. అది రాజకీయ నాయకుల సమస్యకాదు. ప్రజల సమస్యగానే చూడాలి. ప్రజలు తమ దేశ వనరులను తమకు పంచాలన్న డిమాండ్‌తో ముందుకు సాగాలి. దేశంలో పాలనను వ్యక్తుల చుట్టూ కాకుండా వ్యవస్థీకృతం చేయాలి. చిన్నచిన్న దేశాలు ఎంతో అభివృద్ధి చెందాయి. వాటిని చూసి మనం నేర్చుకోవాలి. జాతి అభివృద్ధి కోసం పోటీపడే పాలనా వ్యవస్థను రూపొందించు కోవాలి. ఎన్నికల ఫలితాలు వచ్చి..ఎవరో ఒకరు పగ్గాలు చేపడతారు. అంతటితో రాజకీయం ఆగిపోవాలి. పక్కాగా అభివృద్ధి ఎజెండాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాలి. మౌళిక వసతుల కల్పన అన్నది కనిపించకుండా పోయింది. కనీసం రోడ్లను వేయడంలేదు. నీటి ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. మంచీచెడులను ఆహ్వానించాలి. ప్రజల్లో చర్చల ద్వారా వారి ఆలోచనలను స్వీకరించాలి. అప్పుడే సమగ్రమైన సమాచారం రాగలదు. ఈ తరహా ఆలోచనలు చేయాలి. అప్పుడే దేశంలో గుణాత్మక మార్పులకు అవకాశం రాగలదు. ఫలితాల తరవాత దేశంకోసం పక్కా ప్రణాళికతో సాగడమే తమ ఎజెండగా పాలకుల నిర్ణయాలు ఉంటే మంచిది.

# నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర



## తేలనున్న ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు
## ఇండియా కూటిమి బలం ఎంతో వెల్లడి
## దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు

న్యూఢిల్లీ,జూన్3 (ప్రజామంటలు):
నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటిమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాముల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి.

దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా...మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీన మైన భాగస్వాములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తోంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా గతంలో ఉన్న నాలుగు సీట్లు కనీసం 8కి చేరుకుంటాయని అంచనలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ప్రకారం దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 140 నుంచి 162 సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనా వేసాయి. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్ల సంఖ్య పెరగనుంది. ఇదికూడా దక్షిణాది నుంచే అని తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాలతో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుంది.బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పనితీరు పేలవంగా ఉందని అంచనాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని అంచనాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది. బీహార్‌లో ఎన్డీయే నష్టపోతుంటే మిత్రపక్షాల పనితీరు సరిగా లేకపోవడమే అందుకు కారణం. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలహీనమైన నేత అని రుజువు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీయూ 16 సీట్లు గెలుచుకోగా, ఈసారి కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని అంటున్నారు. ఈ విధంగా జేడీయూ 9 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ ఒక సీటును కోల్పోతుండగా.. కూటమిలో మరో భాగస్వామిగా ఉన్న ఉపేంద్ర కుష్వాహా కూడా తన సీటును గెలుచుకోలేరని తేలింది. అలా మొత్తంగా బిహార్‌లో కూటమి స్కోరులో 11 సీట్లు తగ్గుతుండగా.. బీజేపీ స్కోరులో మాత్రం తేడా రావడం లేదు. బీహార్‌లో జేడీయూ సీట్లు తగ్గడం వల్ల నితీష్ కుమార్ ప్రస్తుత ఎన్డీయేలో బలహీనమైన భాగస్వామి అని, ఆయనపై ప్రజల్లో ఆగ్రహం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు సూచిస్తున్నాయి. తరచుగా అటూ ఇటూ కూటములు మారుతున్న నితీష్ కుమార్‌పై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారని అర్థమవుతోంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు రాజకీయంగా అతిపెద్ద దెబ్బ మహారాష్ట్రలో పడింది. మహారాష్ట్రలోని 48 లోక్‌సభ స్థానాల్లో ఎన్‌డీఏకు 22 సీట్లు, భారత కూటమికి 25 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇది కాకుండా ఒక సీటు ఇతరుల ఖాతాలోకి వెళ్లే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే ఎన్డీయే దాదాపు 19 లోక్‌సభ స్థానాలను కోల్పోతున్నట్లు తెలుస్తోంది. ఉద్ధవ్ థాకరే లోటును భర్తీ చేయడంలో ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన చీలిక వర్గం, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ చీలికవర్గం సఫలం కాలేకపోయాయి. ఆ కారణంగా బీజేపీ సైతం ఆశించిన ప్రయోజనం పొందలేకపోయినట్టుగా అర్థమవుతోంది.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేసి, కూటమిగా గెలుపొందినప్పటికీ ఉద్ధవ్ ఠాక్రే విడిపోయి ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో గత ఐదేళ్లుగా మహారాష్ట్రలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతూ వచ్చాయి.

# మహారాష్ట్ర ప్రఖితాలపై సర్వత్రా ఉత్కంఠ

## తేలనున్న షిండే, అజిత్ పవార్‌ల ప్రభావం

ముంబై,జూన్3 (ప్రజామంటలు):
మహారాష్ట్రలో శివసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా ఎన్÷–డిఎకు పెద్దగా లాభించలేదని ఎగ్జిట్ సర్వేలను బట్టి తెలుస్తోంది. షిండే, అజిత్ పవార్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయారని విశ్లేషణలు వస్తున్నాయి. మంగళవారం పూర్తి ఫలితాలు వెలువడితే అసలు సమాధానం రాగలదు. ఎన్డీయే హయాంలో మహారాష్ట్రలోని 48 స్థానాల్లో బీజేపీ 28 స్థానాల్లో, ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 15 స్థానాల్లో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 4 స్థానాల్లో, రాష్ట్రీయ సమాజ్ పక్ష్ ఒక స్థానంలో పోటీ చేశాయి. ఎగ్జిట్ పోల్ ప్రకారం, బీజేపీ తన కోటాలోని 28 సీట్లలో 18 మాత్రమే గెలుచుకోనుంది. షిండే వర్గానికి చెందిన శివసేన తన కోటాలోని 15 సీట్లలో 4 గెలుచుకుంటుంది. అజిత్ పవార్ ఎన్సీపీ ఖాతా తెరుచుకునేలా కనిపించడం లేదు. 2019తో పోలిస్తే, బీజేపీ 5 సీట్లు కోల్పోతోంది. షిండే, అజిత్ పవార్ ఏ విధంగానూ బీజేపీకి ప్రయోజనం చేకూర్చలేకపోయారు. అదే సమయంలో విపక్ష ఇండి కూటమిలోని ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన 21 స్థానాల్లో పోటీ చేసి 14 సీట్లు గెలుచుకోనుందని సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ తన కోటాలోని 17 సీట్లలో 5, శరద్ పవార్ పార్టీ 10 సీట్లకు 6 సీట్లు గెలుచుకుంటున్నాయి. ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలు రెండూ లాభాల్లో ఉన్నాయి. బీజేపీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదాన్ని ఇచ్చినప్పుడు, మహారాష్ట్రలో తమకు 45 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని భావించింది. అయితే ఎగ్జిట్ పోల్ గణాంకాలు అంత ప్రోత్సాహకరంగా కనిపించడం లేదు. బీజేపీ ఏకనాథ్ షిండేకు ముఖ్యమంత్రి పదవిని అప్పగించి, అజిత్ పవార్‌ను డిప్యూటీ సీఎంను కూడా చేసింది, కానీ ఇద్దరు నాయకులు తమ చీలిక వర్గాలను బలోపేతం చేయలేకపోయారు. తమకు అంత పెద్ద పదువులు కట్టబెట్టిన బీజేపీకి ఏమాత్రం ఉపయోగపడలేకపోయారు. ఎగ్జిట్ పోల్ ఫలితాల మేరకు ఈ అంచనాలు ఎలా ఉన్నాయన్నది నేటి ఫలితాలతో తేలనుంది.



# కేంద్ర అధికారంలో యూపిదే కీలక భూమిక

## 80 సీట్లున్న రాష్ట్రంలో బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుందా

## రామాలయం, యోగి ప్రభావం ఎంత ?

లక్నో,జూన్3 (ప్రజామంటలు):
కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో 80 పార్లమెంట్ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇక్కడ యోగి ఆదిత్యనాథ్ సిఎం అయ్యాక బిజెపి బలోపేతం అయ్యింది. రామాలయ నిర్మాణం సాకారం కావడం కూడా బలమైన ప్రభావం చూపుతోంది. రామాలయంపై మోడీ పదేపదే ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తూ కూల్చేస్తారని విపరీత వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ క్రమంలో ఓటర్లు ఎలా స్పందించారన్నది తేలనుంది. అలాగే ఇవన్నీ ఏ మేరకు ప్రతిఫలించాయన్నది నేడు ఫలితాల ప్రకటనతో తేలనుంది. ఇకపోతే ఇవన్నీ ఉన్నా అతిపెద్ రాష్ట్రంతో పాటు, 80 స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఈసారి తన పొత్తుల పరిధిని పెంచుకుంది. ఎన్డీయేలోకి పశ్చిమ యూపీలో జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టున్న జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ పూర్వాంచల్‌లో ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. అప్నాదళ్, నిషాద్ పార్టీలతో బీజేపీకి ముందు నుంచి పొత్తు కొనసాగుతోంది. ఎగ్జిట్ పోల్ ప్రకారం యూపీలో ఎన్డీయేకు 66 సీట్లు రాగా, భారత కూటమికి 14 సీట్లు రావచ్చని తేలింది. 2019తో పోల్చితే ఎన్డీయేకు రెండు స్థానాలు పెరుగుతున్నాయి. అప్నాదళ్ కూడా తన రెండు స్థానాల్లో విజయం





సాధిస్తుంది. బీజేపీ మిత్రపక్షం ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీ యూపీలో ఒక స్థానంలో పోటీ చేస్తుంది. ఘోసీ నియోజకవర్గం నుంచి ఆయన తన కుమారుడు అరవింద్ రాజ్‌భర్‌ను పోటీకి దింపారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, రాజ్‌భర్ తన కొడుకును గెలిపించేలా కనిపించడం లేదు. యూపీలో బీజేపీ క్లీన్‌స్వీప్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అది నెరవేరేలా కనిపించడం లేదు. ఇది మాత్రమే కాదు, ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన ప్రధాన ఓటు బ్యాంకైన రాజ్‌భర్ సామాజికవర్గంపై కూడా బలమైన పట్టును కొనసాగించలేకపోయారని అర్థమవుతోంది.



## రాజమహేంద్రవరంలో బెస్ట్ ఆర్టిస్ట్ గా అవార్డు అందుకున్న ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి

గొల్లపల్లి జూన్ 03 (ప్రజామంటలు):



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ ఆఫ్ ఆర్ట్ అండ్ ఫైన్ ఆర్ట్ చిత్రకళ సంస్థ అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రకళ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు సంబంధించిన చిత్రాల పోటీల్లో గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు కవి, సూక్ష్మ కళాకారుడు ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి ఉత్తమ చిత్రకారుడిగా అవార్డు దక్కించు కున్నారు. రాజమహేంద్రవరంలోని అనుపమ హెూటల్లో ఆదివారం చిత్రకళా ప్రదర్శన జరిగింది. ఈ పోటీలో 40 మంది చిత్రకారులు వారి చిత్రాలను ప్రదర్శించారు చిత్రకారులకు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ స్పొడ్స్ అకాడమీ అధినేత టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అనుపమ హెూటల్స్ అధినేత మైత్రి, ప్రముఖ అంతర్జాతీయ నకచిత్రకారులు, గిన్నిస్ బుక్ రికార్డు హెూల్డర్ డాక్టర్. పరస రవి, 64 కలల డాక్యుమెంట్ అధినేత వై. కళాసాగర్, ఆకొండి అంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఉత్తమ చిత్రకారుడుగా ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారిని వారి యొక్క అద్భుత నైపుణ్యాన్ని అభినందిస్తూ వారి చేతుల మీదుగా అవార్డును అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల జగిత్యాల జిల్లాకు చెందిన కవులు , చిత్రకారునికి రాఘవపట్నం ప్రజలు మండల నాయకులు అభినందనలు తెలియజేశారు.




హైదారాబాద్ మలక్ పేట మూసారాం బాగ్ చౌరస్తాలోని 'రెడ్ రోజ్ బేకరీ' లో అగ్నిప్రమాదం. 5 అగ్నిమాపక యంత్రాల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలార్పుతున్న సిబ్బంది.

## సమర్థవంతమైన విధులు ద్వారానే అద్భుత ఫలితాలు

**ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం**

**జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్**




జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ రోజు స్థానిక విరుపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధుల ను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, మరియు డిసిఆర్ బి, ఎస్ బి, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్ ఆర్ ఐ లు జానీమియా, రామక్రిష్ణ, వేణు మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారాస పార్టీ కార్యాలయంలో ఘనంగా ముగిసిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చివరి రోజు సోమవారం జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసి,తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి,గులాబి జెండా ఆవిష్కరించి అనంతరం జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యా సాగర్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలా అభివృద్ధి...భీద మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం కేసిఆర్ కృషి రాష్ట్రంలో విద్య వైద్యానికి వ్యవసాయానికి పెద్ద పీఠ...అన్ని రంగాల్లో అగ్ర భాగాన తెలంగాణ...1.08 శాతం ఓట్ల తో ఓటమి...10 ఎండ్లలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపారు...5 లక్షల విద్య భరోసా విషయం లో కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలి. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ .... తెలంగాణ మలి దశ ఉద్యమం చేపట్టి గమ్యాన్ని చేరుకున్న నాయకులు కేసిఆర్ 29 వ రాష్ట్రం గా తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన గొప్ప నాయకులు కేసిఆర్. అభివృద్దిలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత కేసిఆర్ దన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని హామీలకు మోస పోయి కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించారు. ముఖ్యమంత్రి జిల్లా లో ఎమ్మెల్సీ గా గెలుపొందడం జరిగింది. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమన్నారు. త్వరలోనే జిల్లా నుండి మండల గ్రామ స్థాయి పార్టీ కమిటీ లు ఏర్పాటు చేస్తామన్నారు.

## వారాసిగూడలో యువతి మిస్సింగ్



సికింద్రాబాద్ జూన్ 03 (ప్రజామంటలు):

వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లో ఓ యువతి మిస్సింగ్ అయింది. వారాసిగూడ ఠాణా ఎస్.ఐ. పి. సునీత కథనం ప్రకారం...బౌద్ధనగర్ కు చెందిన పి. వసంత, శేఖర్ దంపతుల కూతురు పి. స్వప్న (19) నామాలగుండు లోని ఓ సూపర్ మార్కెట్ లో పని చేస్తుంది. సోమవారం మద్యాహ్నం షిఫ్ట్ కు ఇంటి నుంచి బయలు దేరిన స్వప్న సూపర్ మార్కెట్ కు రాలేదని నిర్వాహకులు చెప్పడంతో పేరేంట్స్ కూతురి ఆచూకీ కోసం తెలిసిన అన్ని చోట్ల వెతికారు. కాని వారికి కూతురు ఆచూకీ లభించలేదు. దాంతో వారాసిగూడ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫొటోలోని యువతిని ఎవరైన గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ. విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా మండల పూజ మహెూత్సవం, పంచామృతాభిషేకం కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

గొల్లపల్లి జూన్ 03 (ప్రజామంటలు):



భీమ్ రాజు పల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో మండల పూజ మహెూత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త చింతపంటి శశికళ, తిరుపతి రెడ్డి, ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్ ఆధ్వర్యంలో వేద పండితులు గోవర్ధన నరసయ్య, సాయి కృష్ణ చార్యుల వేద, మంత్రోచ్ఛరణల మధ్య పూజలు చేశారు. శ్రీ అభాయాంజనేయ స్వామి, శివ పంచాయతన, బొడ్రాయి, శ్రీలక్ష్మి భూలక్ష్మి అభిషేకం, హెూమం, కందుకూరి శ్రీలత మధుకర్ రెడ్డి, ఫణీకర్ దీపిక దంపుదల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించారు. అన్నదాన వితరణ చేశారు.సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు, శోభయాత్ర, మహిళల కోలాటాలు, యువతి యువకుల నృత్యాలు నడుమ కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు, మాజీ జెడ్పిటిసి రమాదేవి, ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్, కార్యదర్శి సాగర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకట మాధవరావు, మాజీ సర్పంచ్ రెవెళ్ల సుజాత, సత్యనారాయణ,కంది స్వామి, సింగారపు లచ్చయ్య, బొమ్మెన వెంకటేశం, కిష్టంపేట రమేష్ రెడ్డి, తాడూరి సత్యనారాయణ, దూస శ్రీనివాస్, పొట్ట తిరుపతి, యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న రచించిన మూడు పుస్తకావిష్కరణలు హైదరాబాద్ కళాభారతి లో

హైదరాబాద్ జూన్ 03 (ప్రజామంటలు):



కర్నూలు జిల్లా, పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాల సాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన "50. చిలుక పలుకులు 51. స్వగతాలు 52. జ్ఞాపకాల దొంతరలు" మూడు పుస్తకావిష్కరణలు ఒకే వేదికపై, మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ట్యాగ్ లైన్ కింగ్ డా. ఆలపాటి లక్ష్మీనారాయణ, కళారత్న బిక్కి కృష్ణ, విశ్రాంత అటవీశాఖ అధికారి ఏ. యల్. కృష్ణారెడ్డి మరియు విశ్రాంత భూగర్భ గనుల శాఖ డైరెక్టర్ డా. వి.డి. రాజగోపాల్ ల చేతుల మీదుగా, విచ్చేసిన ప్రముఖుల సమక్షంలో వేదిక కళాభారతి, హైదరాబాద్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకాల్ని కళాపోషకులు ఏ.ఎల్.కృష్ణారెడ్డి, రాజగోపాల్ దంపతులకు అంకితమివ్వడం విశేషం. పిమ్మట కృతుల కర్త గద్వాల సోమన్నను అనతి కాల వ్యవధి లో అర్ధ శతాధిక పుస్తకాలు ప్రచురించినందుకు గాను, బాలసాహిత్యంలో వారి విశేష కృషికి గాను సత్కరించారు. ఇదే వేదికపై గాయకులు అరవా రవీంద్రబాబు ని గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సాంస్కృతిక సంస్థ కార్య వర్గ సభ్యులు డా. వి.యస్. రావు, డి.యల్. నాగరాజు, తలారి శంకర్ లు, కవులు, న్యాయవాది న్యాలకంటి నారాయణ, మెల్లచెరువు హేమంత్ కుమార్ జర్నలిస్టు రామకృష్ణ, పాత్రికేయులు పాల్గొన్నారు. పుస్తక రచయిత, బాల సాహిత్య రత్న గద్వాల సోమన్నను అందరూ అభినందించారు.

## ప్రభుత్వం విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేసిన బిజెపి కిసాన్ మోర్చా నాయకులు

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):



రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పైడిపల్లి గోపాల్ రెడ్డి అన్నారు. రైతాంగం ప్రధానంగా ప్రత్తి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కు సోమవారం ఉదయం 12 గంటలకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రైతాంగం ప్రధానంగా ప్రత్తి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకొని విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రైతులకు పచ్చి రొట్ట విత్తనలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని, సరిపడ పచ్చి రొట్టె విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గత ప్రభుత్వము ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయని కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వమైన పసల్ బీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందని ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ కలుగుతున్నది నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుకు కార్యాచరణ చేయని కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పంటల బీమా యోజన) అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు.

## పట్టణ పరిశుభ్రతతో మెరుగుపరుద్దాం..

**పట్టణం లో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్**

**మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్..**

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):



శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా జగిత్యాలను పరిశుభ్రత తో మరింత మెరుగుపరుస్తామని అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నిర్వహించారు. జిల్లా కేద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతం నుంచి పలు విధుల్లో ఉన్న రోడ్లపై మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ ట్రాక్టరులో వేయాలని ప్రజలకు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులను పారదోలేందుకు మున్సిపల్ ఛైర్పర్సన్ ఈ స్పెషల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ ఛైర్పర్సన్ స్పెషల్ డ్రైవ్లో పాల్గొని, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనలను ప్రతీరోజు నడిపేలా చూడాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలు ఎప్పటి కప్పుడు శుభ్రపరుస్తూ సీజనల్ వ్యాధులకు దూరం ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియజేయలని శానిటేషన్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్ శానిటేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## కౌంటింగ్ తర్వాత ర్యాలీలు, సభలకు అనుమతి లేదు

హన్మకొండ జూన్ 03 (ప్రజామంటలు):

జిల్లా లోని ఏనుమాముల మార్కెట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉన్నందున లెక్కింపు కేంద్రంలో పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రానికి కేవలం ఎంపీ ఎన్నికల్లో పోటీదారులు, సంబంధిత ఏజెంట్లు, పాసులు ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలకు అనుమతి లేదని ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రాల నందు మరియు బయట ప్రాంతంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రాలలో అనుమతులున్న వ్యక్తులను మాత్రమే అనుమతిస్తారని సిపి తెలియజేశారు. ముఖ్యం రేపు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎవరుకూడా ఉత్తర్వులను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో డీసీపీ లు రవీందర్, అబ్దుల్ బారీ, అదనపు డీసీపీ రవి తోపాటు ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐ లు, ఎస్. ఐలు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సంఘమిత్ర లో 2006-08 ఇంటర్ బ్యాచ్

**16 ఏండ్ల తరువాత ఒక్క చోట కలిసిన మిత్రులు**



జమ్మికుంట జూన్ 03 (ప్రజామంటలు):

జమ్మికుంట పట్టణంలోని స్థానిక మయూరి పంక్షన్ హాల్ లో సంఘమిత్ర జూనియర్ కళాశాల 2006-08 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేకరించి ఒకే వేదిక పై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, మెమొంటోస్ తో ఘనంగా సన్మానించారు.16 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డటువంటి మిత్రులందరికీ ఒక దగ్గరికి చేర్చేటువంటి ప్రయత్నం చేసిన పూర్వ విద్యార్థులు కంది ప్రవని రెడ్డి, ముంజల సుమంత్, దొంతుల రాకేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ లను అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు శాలువతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు కళాశాల కరస్పాండెంట్ చదువు రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు మామిడి తిరుపతిరెడ్డి, ఏరెడ్డి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ.... గత 16 సంవత్సరాల క్రితం ఇంటర్ విద్యను బోధించిన తమని గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు... తమ వద్ద క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి మరి కొంతమందికి సహాయం చేసే స్థాయిలో నిలబడినందుకు వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సాంబయ్య, కృష్ణారెడ్డి, రవి, సురేష్, రాజన్న, రామచందర్, విజయ్, రహమాన్, పూర్వ విద్యార్థులు రమణారెడ్డి, చిరంజీవి, మహేష్, నాగరాజు, పావని, స్వప్న, అమరావతి, వేణు, మౌనిక, ప్రియాంక, లావణ్య, మమత, రవి ప్రకాష్, జగన్, రవికుమార్, సాగర్, సురేందర్, అర్చన, తిరూప, నజ్మా, స్వాతి, రాజు, రాకేష్, పూర్ణ సుమారు పూర్వ విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు.

## ఎస్పీ నుండి ప్రశంసాపత్రం అందుకున్న ఎస్.ఐ. సిహెచ్. సతీష్

గొల్లపల్లి జూన్ 03 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న గొల్లపెల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సతీష్ కు మండల ప్రజలు హార్దిక శుభాకాంక్షలు.



## బ్రిలియంట్ మోడల్ స్కూల్ ప్రారంభించిన అడ్లూరి

గొల్లపల్లి జూన్ 03 (ప్రజామంటలు): గొల్లపెల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిలియంట్ మోడల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.



యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు తాండ్ర సురేందర్, బీమా సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట జూన్ 03 (ప్రజామంటలు): జమ్మికుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో



హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల నుండి నియమించబడిన మొహమ్మద్ సజ్జు గారిని ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ%%. రాహుల్ గాంధీ జోడయాత్ర నుండి మొదలై రేవంత్ రెడ్డి గారి పాదయాత్ర భట్టి గారి పాదయాత్ర లో అహర్నిశలు కష్టపడి సామాన్యులకు అండగా నిలబడి దేనికి బెదరకుండా పార్టీ ముందుకు సాగే విధంగా కష్టపడ్డా సజ్జు గారికి ఇక ముందు ముందు చాలా గొప్ప పదవులు రావాలని మా మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటూ దీనికి సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి , దుద్దుల శ్రీధర్ బాబు గారికి, ఎం ఎల్ సి బల్మూర్ వెంకట్ గారికి, హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్ బాబు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాసపల్లి రమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, ఎన్.ఎస్.యు.ఐ. మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ,వేణు , సురేష్, సల్లు బాబా, శివ, హర్షర్, శశి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని హాస్పిటల్ లో చేర్చిన సజ్జద్

జమ్మికుంట జూన్ 03 (ప్రజామంటలు): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కొత్తపల్లి లో నివసిస్తున్న రమేష్ కుటుంబం గత నెల రోజులుగా అతని భార్య,తాను ఇద్దరు అనారోగ్యం భారిన పడ్డారు. భార్య





థైరాయిడ్ తో, భర్త పచ్చకామెర్ల తో భాధపడుతుంటే చుట్టుపక్కల ఉన్న కుటుంబాలు చేరదీసి కొంతమేర సహకరించినప్పటికీ ఆరోగ్య సమస్య పరిష్కార కాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ సమస్య తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వచ్చి 108 ని పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించి ఇద్దరు భార్యాభర్తలకి మెరుగైన చికిత్సను అందించాలని డాక్టర్లతో మాట్లాడటం జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నరు, వీరి కుటుంబం కూలి చేసుకొని బ్రతికే పరిస్థితుల్లో ఉన్నందున అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నాను. అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ కుటుంబాన్ని హాస్పిటల్లో చేర్పించిన సజ్జద్ ను 19వ వార్డు ప్రజలు అభినందించారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు): జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూన్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం



కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## రేపటినుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ సప్లిమెంటరీ పరీక్షలు

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు): జిల్లాలో గత మార్చి పరీక్షలలో ప్రాక్టికల్ పరీక్షలలో హాజరుకాని విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు ఎగ్జామినేషన్ ఎగ్జామినేషన్ ఫీ చెల్లించినట్లయితే వారి యొక్క ప్రాక్టికల్ పరీక్షలు రేపటినుండి అనగా 04.06.2024 నుండి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జగిత్యాల కేంద్రంలో జరుగుతాయి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు మధ్యాహ్నము పరీక్షకు హాజరయ్యే వారు మధ్యాహ్నం 01.30 గంటలకు హాజరుకావాలని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లను మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల మున్నూరుకాపు సంఘం నేతలు





కరీంనగర్ జూన్ 03 (ప్రజామంటలు): ఇటీవల జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ ఎన్నికైన సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ మరియు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లని వేరు వేరుగా వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ ,ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ లకు మున్నూరు కాపు కుల బంధావులకు శుభాకాంక్షలు తెలిపారు , మున్నూరు కాపుల అభ్యున్నతికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీరాములు, లైశెట్టి వెంకన్న, బండారి విజయ్, కూసరి అనిల్, అత్తినేని నరేష్, వొడ్నాల రమేష్ అనంతుల మహేష్, చల్ల హరిశంకర్, తీగల వెంకన్న, ముదం శ్రీనివాస్, చుక్క గంగారెడ్డి, ప్రేమనంద రెడ్డి, ఆరే మల్లేశం, కొల్లూరి గంగాధర్ మున్నూరు కాపు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు కే. కేశవ రావును కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్



జగిత్యాల పట్టణ 36 వార్డు ప్రజలకు ఈ నెల నుండి 36 వార్డ్ లోనే రేషన్ బియ్యం ఇచ్చే విధంగా దుకాణాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. హర్షం వ్యక్తం చేసి, చైర్ పర్సన్ ధన్యవాదములు తెలిపిన వార్డు ప్రజలు.

## ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరిన కళాశాల అధ్యాపకులు

గొల్లపల్లి జూన్ 03 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ల కోసం చిల్వకోడూర్ లో 10 వ తరగతి పాస్ అయిన విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లిన అధ్యాపకులు. గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యా బోధనకు అడ్మిషన్ల కోసం టెన్త్ పాస్ అయిన చిల్వకోడూర్ లో విద్యార్థులను కలసి ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యం, ఉచిత పాఠ్య పుస్తకాలు, పోటీ పరీక్షలకు శిక్షణ, ఇవ్వడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాంప్రసాద్, సంతోష్ కుమార్, శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం

### అవగాహన కల్పించిన హరి ఆశోక్ కుమార్

### ఇద్దరు పేద విద్యార్థులకు సైకిళ్ళ బహుకరణ

జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు): సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యం పదికాలాలపాటు పదిలంగా ఉంటుందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ సైకిల్ దినోత్సవంను జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర సైకిళ్ల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సేవలందించిన జగిత్యాల పట్టణ ప్రముఖులు స్వర్గీయ పుప్పాల నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ తండ్రి పుప్పాల నారాయణ యాదిలో ముగ్గురు పేద విద్యార్థులకు సైకిళ్ళు హరి ఆశోక్ కుమార్,పుప్పాల నర్సింగా రావు,పుప్పాల కిశోర్ కుమార్ లు బహుకరించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2018 ఏప్రిల్ లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించిదన్నారు. సైకిల్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివేకానంద స్టేడియంలో హరి ఆశోక్ కుమార్ సైకిల్ తొక్కుతూ విద్యార్థి జేఏసి ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి. హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి, పెన్షనర్స్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విట్ఠల్, సీనియర్ సిటీజేన్స్ పట్టణ అధ్యక్షుడు పి. సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవరెడ్డి, సయ్యద్ యూసుఫ్, యాకూబ్ హుస్సేన్, విజయలక్ష్మీ, జలజ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కు రూ. 25,000 విరాళం అందజేసిన దాతలు

### చింత సత్యనారాయణ వసంత దంపతులు



కొడిమ్యాల జూన్ 03 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు కొడిమ్యాల వాస్తవ్యులు చింత సత్యనారాయణ – వసంత ల కుటుంబం ఆలయనికి "శాశ్వత చందా దారులు" గా 25,000 రూపాయలను భద్రతలో భాగంగా ఆలయ చుట్టు స్టీల్ రైలింగ్ కొరకై ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ తరఫున, భక్తుల తరపున, గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులతో చైర్పర్సన్ మరియు కమిషనర్ రివ్యూ మీటింగ్



సిద్దిపేట జూన్ 03 (ప్రజామంటలు): పట్టణంలో సిద్దిపేట-హనుమకొండ రోడ్డు వెడల్పుల భాగంగా చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న మరియు కమిషనర్ ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ మీటింగ్ జరిగింది. చైర్ పర్సన్ మాట్లాడుతూ.... వర్షాకాలం దృష్ట్యా రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలపడం జరిగింది. రోడ్డు పనులను కూడా తొందరగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలియజేశారు. అనంతరం మల్లె చెట్టు చౌరస్తా దగ్గర జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.



# ఐదేళ్ల నిరీక్షణకు నేటితో తెర ప్రజల కష్టాలకు ఇక మోక్షం

## మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం,జూన్3 (ప్రజా మంటలు): ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలకు నేటి ఫలితాలతో మోక్షం లభించబోతోందని తెదేపా నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో గంటా మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం రేపు రాబోతోంది. త్వరగా ఈ ప్రభుత్వాన్ని తరిమేయాలనే కసి ప్రజల్లో కనిపించింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ ఏకపక్షంగా కూటమిదే విజయం అని చెప్పాయి. ఓటేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా బస్సులు, రైళ్లలో వచ్చారు. అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడం ప్రజల నాడికి సంకేతం. ఎగ్జిట్ పోల్స్‌కు మించి కూటమి ఘన విజయం సాధించబోతోంది. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పునర్వైభవం రాబోతోంది. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నాం. అల్లర్లు సృష్టించేవాళ్లెవరో ప్రజలకు తెలుసు. వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు. భీమిలితో పాటు రాష్ట్రంలోనూ గెలుపు కూటమిదే' అని గంటా ధీమా వ్యక్తం చేశారు.

# ఎపిలో ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

### అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు

### కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బలగాల మోహరింపు

### మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు



అమరావతి, జూన్3 (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా మంగళవారం కౌంటింగ్ జరగనుంది.. సాయంత్రం నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది.. అయతే.. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసతో ఏపీవ్యాప్తంగా పెద్దఎత్తున కేంద్ర బలగాల మోహరించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కౌటింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు చేపట్టారు. భారీగా బలగాలను మొహరించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు. అంతేకాకుండా.. సీఎం జగన్, చంద్రబాబు నివాసాలు, పార్టీల ఆఫీసుల దగ్గర భద్రత పెంచారు. ఏపీవ్యాప్తంగా కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ నిర్వహించి.. రౌడీషీటర్ల బైండోవర్, పలువురిపై నగర బహిష్కరణ వేటు వేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ తర్వాత కూడా 20 కంపెనీల బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ రోజున జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఏపీలో కౌంటింగ్‌కు దాదాపు 90వేల మందిని మోహరించింది ఈసీ. సుమారు 60వేల మంది సివిల్ పోలీసులను? 8వేల మంది సాయుధ బలగాలను మరో 20వేల మంది సిబ్బందిని రంగం లోకి దించింది. 45వేల 960మంది ఏపీ స్టేట్ పోలీసులకు తోడుగా 3500మంది కర్నాటక పోలీసులు, 4500 మంది తమిళనాడు పోలీసులు రేపు బందోబస్తులో ఉండనున్నారు. అలాగే, 1622మంది హోంగార్డులు, 3366మంది ఇతర పోలీస్ సిబ్బంది కౌంటింగ్ సెక్యూరిటీ విధుల్లో ఉంటారు. వీళ్లకు తోడుగా మరో 18,609మందిని మోహరించింది ఈసీ. ఇందులో 3010మంది ఎన్‌సీసీ, 13వేల739మంది ఎన్ఎస్ఎస్ సిబ్బంది, 1614మంది ఎక్స్ సర్వీస్‌మెన్, 246మంది రిటైర్డ్ పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 375 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఉదయం 8:30కి ఈవీఎమ్స్ కౌంటింగ్ ప్రారంభంకానుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్‌కు 350 హాల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు 75 హాల్స్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల సమక్షంలో ఇవాళ ఎన్నికల అధికారులు స్టాం÷-రగ్ రూమ్స్‌ను తెరవనున్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రేపు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు.. మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ చేయనున్నారు. అయితే.. కొన్ని జిల్లాల్లో బుధవారం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఫలితాల ప్రకటన తర్వాత ఊరేగింపులు, ర్యాలీలకు ఈసీ అనుమతి నిరాకరించింది.

# పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం

### ఇసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమన్న సుప్రీం - వైరాపా పిటిషన్‌ను తోసిపుచ్చిన న్యాయస్థానం



న్యూఢిల్లీ,జూన్3 (ప్రజా మంటలు): వైకాపాకు మరో ఎదురుదెబ్బ తగలింది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు వ్యవహారంలో ఇసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్వర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. ఆ పార్టీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ' పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలు, ఆయన పేరు, హోదా, అధికారిక ముద్ర (సీలు) లేకపోయినా ఆ ఓట్లు చెల్లుబాటవుతాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం మే 30న జారీచేసిన ఉత్తర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆ పార్టీ ఆదివారం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికార పార్టీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు చెప్పింది. ఎన్నికల పక్రియ ప్రారంభమైన తర్వాత అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరం ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్వేచ్ఛనిస్తూ జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదే అంశంపై విశాఖ తూర్పు తెదేపా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఏదైనా ఉత్తర్వులు జారీచేసే ముందు కోర్టు తన వాదనలు కూడా వినాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్గ్‌ల్ చేశారు.

# భారీగా పెరిగిన టోల్ చార్జీలు

### టోల్ రహిత హామీలు బుట్టదాఖలు

### అమలుకు నోచుకోని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ



న్యూఢిల్లీ,జూన్3 (ప్రజా మంటలు): వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్రమంత్రినితొఇని గడ్కరీ హామీలు అమలు కావడం లేదు. రహదారులను విస్తరిస్తున్నందున భారం తప్పడం లేదన్నారు. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు పెరిగాయి. భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. స్థానికుల నెలవారీ పాస్‌పైనా రూ.10 పెంచడంతో.. నెలవారీ పాస్ రేట్ రూ.330 నుంచి 340కి పెరిగింది. వాహనదారులకు ధరలపై ఆందోళన లేకుండా టోల్?ఎలాజాల వద్ద బోర్డులను ఏర్పాటు చేసినట్టు నిర్వహణ సంస్థ తెలిపింది. ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ఛార్జీలు సైతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం 2024 -25 కి సంబంధించి టోల్ చార్జీలను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్ఫ్రా సంస్థ ప్రకటించింది. హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్ ను ఐఆర్బి సమస్త గత ఏడాది 30 ఏళ్ల వరకు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే నిబంధన ప్రకారం ఐదు శాతం వరకు టోల్ చార్జీలను పెంచుకునేటటువంటి వెలుసు బాటు ఉంది. ఇందులో భాగంగానే కొత్త ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వివిధ రకాల వాహనాలను 6 క్యాటగిరీలోగా విభజించి చార్జీలను నిర్ణయించారు. కొత్తచార్జిలపై అవగాహన కోసం టోల్ ఎలాజా వద్ద బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. కాగా.. ఏటా టోల్ చార్జీలను ఏప్రిల్ ఒకటిన పెంచుతారు. కానీ ఈసారి లోక్‌సభ ఎన్నికల కారణంగా ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 1తో చివరి దశ పోలింగ్ ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసి అనుమతి ఇచ్చింది. కేటగిరీలుగా టోల్ చార్జీలను విభజించారు. ప్రతి కిలోమీటర్ కి వాహనాన్ని బట్టి ఛార్జీలను పెంచారు. కారు, జీపు లాంటి వెహికల్స్ కు 2.34 రూపాయలు.. కాగా మినీ బస్సుకు 3.77 ఇక బస్సు రెండు ఆక్సిల్ ఉన్న ట్రక్కుకు 6.69, మూడు ఆక్సిల్ ఉన్నటువంటి వాహనాలకు 8.63 రూపాయలు.. ఇక భారీ నిర్మాణ యంత్రాలు ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్ నాలుగు ఐదు ఆరు ఆక్సిల్ ఉన్నటువంటి ట్రక్కులకు 12.40, భారీ వాహనాలు 7 అంతకంటే ఎక్కువ యాక్సిస్ ఉన్న వాహనాలకు 15.09 టోల్ ఛార్జీలను విధించారు. ఇక రాష్ట్రంలో ఎక్కువగా రాకపోకలు సాగే హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు దగ్గర టోల్ ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. ఇరువైపులా కలిపి రూ.10, బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు, భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. ఇక స్థానికుల నెలవారీ పాస్ రూ.330 నుంచి 340కి పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై దాదాపు 855 వరకు టోల్ ప్లాజాలు ఉన్నాయి. రహదారుల మరమ్మతులు, నిర్వహణ కోసం ఏటా టోల్ ఛార్జీలను పెంచుతూ వస్తుంది.

# అమూల్ పాలధరలు పెంపు

### లీటర్‌కు 2లు పెంచుతూ ఉత్తర్వులు




అహ్మదాబాద్,జూన్3(ప్రజా మంటలు): గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ మరోసారి ధరలు పెంచింది. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయని తెలిపింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో అమూల్ ధరలు పెరగడం గమనార్హం. చివరిసారి అమూల్ 2023 ఫిబ్రవరిలో ధరలను సవరించింది. అప్పుడు కూడా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో డిసెంబర్ 2022లో కమలం పార్టీ విజయం సాధించిన తర్వాత ధరలను పెంచింది. పాల ఉత్పత్తి, నిర్వహణ వ్యయాలు పెరిగిన కారణంగానే ధరల్ని సవరించాల్సి వస్తోందని జీసీఎంఎంఎఫ్ తెలిపింది. తమ అనుబంధ పాల సంఘాలు రైతులకిచ్చే పరిహారాన్ని గత ఏడాది వ్యవధిలో 6-8 శాతం పెంచినట్లు పేర్కొంది. తాజా పెంపు వల్ల వారికి మరింత మెరుగైన ధర కట్టిచ్చేందుకు అవకాశం లభిస్తుందని వివరించింది. తద్వారా అధిక పాల ఉత్పత్తిని ప్రోత్సహించినట్లవుతుందని అభిప్రాయపడింది. తాజా పెంపుతో అమూల్ బఫ్రె పాల ధర లీటరుకు రూ.73కి చేరుకుంది. అర్ధ లీటర్ రూ.27గా అయింది. రూ.66గా ఉన్న అమూల్ గోల్డ్ ధర రూ.68కి, అమూల్ శక్తి రూ.60కి చేరాయి. అమూల్ తాజా పాల ధర లీటర్ రూ.56కు పెరగగా, అర్ధ లీటర్ రూ.28కి చేరింది. ఇక అమూల్ గోల్డ్ అర్ధ లీటర్ రూ.34, అమూల్ శక్తి అర్ధ లీటర్ రూ.30గా అయ్యాయి. గతంలో అమూల్ పాల ధరలు పెరగడంతో ఇతర కంపెనీలు కూడా పెంచాయి. ఇప్పుడు కూడా ఇతర కంపెనీలు ఈ గుజరాతీ కంపెనీని ఫాలో అయితే వినియోగదారులపై మరింత భారం పడనుంది.

# ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్

### 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు

### రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్ల నియామకం

### లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్

### అదనపు ఏఎంట్‌ను నియమించుకునే వెసలుబాటు

### ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా వెల్లడి




అమరావతి, జూన్3 (ప్రజా మంటలు): ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించింది. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉందని ఎంకే మీనా తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో ఏపీ ఈసీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కౌంటింగ్ కేంద్రంలో మరో ఏజెంట్‌కు నియమించుకొనేందుకు రాజకీయ పార్టీలకు ఈసీ అనుమతి ఇచ్చింది. రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద మరో ఏజెంట్‌ను నియమించు కోవచ్చని ఆ యాపార్టీలకు ఈసీ సూచించింది. అభ్యర్థి లేని సమయంలో మొత్తం ఓట్ల లెక్కింపు పక్రియను పరిశీలించేలా సదరు ఏజెంట్‌కు ఈసారి అవకాశం కల్పించినట్లు ఈసీ స్పష్టం చేసింది. అయితే మిగతా కౌంటింగ్ ఏజెంట్లు అందరూ రౌండ్‌కి రౌండ్‌కి మధ్య రిలాక్స్ అయ్యేలా చర్యలు సైతం చేపట్టింది. అందులోభాగంగా వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. అయితే ఏపీ అసెంబ్లీలోని భీమిలి, పాణ్యం నియోజకవర్గాలకు సంబంధించి 26 రౌండ్లు గరిష్టంగా కౌంటింగ్ జరగనుంది. అలాగే రాజమండ్రి, నరసాపురంలో కనిష్టంగా 13 రౌండ్లకే ఫలితాలు వెలువడనున్నాయి. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గంలో 27 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఈ లోక్‌సభ నియోజకవర్గ ఫలితం అర్ధరాత్రికి వెలువడే అవకాశముంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు వివిధ దశల్లో జరిగాయి. ఆ క్రమంలో మే 13వ తేదీన ఏపీలోని లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ఒకే దశలో జరిగింది. దీంతో దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల ఓట్లతోపాటు ఏపీ, ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఎన్నికల పక్రియలో తుది అంకానికి చేరుకున్నామని, మార్చి16వ తేదీన నోటిఫికేషన్ వస్తే.. మే 13 వ తేదీన పోలింగ్ జరిగిందని, జూన్ 4వ తేదీ మంగళవారం కౌంటింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 81.8 శాతం పోలింగ్ నమోదు అయిందని, గత ఎన్నికల కన్న రెండు శాతం అదనంగా పోలింగ్ జరిగిందన్నారు. 26,700 సర్వీస్ ఓటర్లు ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్‌లు పంపారని, మంగళవారం ఉదయం 8 గంటలలోపు అందిన ప్రతి పోస్టల్ బాలట్‌ను లెక్కిస్తామని ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8-30 గంటలకు ఈవీఎంల కౌంటింగ్ వుంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ లేని చోట 8 గంటలకే ఈవీఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని, పోస్టల్ బ్యాలెట్ టేబుల్‌పై ఏఅర్‌వో, కౌంటింగ్ సూపర్ వైజర్‌లు వుంటారని ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. 11 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 రౌండ్‌లు ఉంటాయని, 5 గంటల్లో ఫలితం వెలువడుతుందని సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 61 అసెంబ్లీ నియోజకవర్గాలలో 21 నుంచి 24 రౌండ్‌లు ఉంటాయని, 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25 అంతకన్నా ఎక్కువ రౌండ్‌లు ఉంటాయని ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు.

# అటవీప్రాంతంలో మందుపాతర పేలుడు

## వంటచెరుకు కోసం వెళ్లిన వ్యక్తి మృతి



ములుగు,జూన్ 3 (ప్రజా మంటలు):
ములుగు జిల్లా వాజేడు మండలంలో మందు పాతర పేలి వ్యక్తి మృతి చెందాడు. పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందు పాత్ర పేలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలో చోటుచేసుకుంది. వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు(55) సోమవారం వంట చేరుకు నిమిత్తం కొంగాల అటవీ ప్రాంతంలోని గుట్టపైకి ఎక్కుతున్న క్రమంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతరపై కాలు వేయటంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. దీంతో యేసు గాల్లోకి లేచి కిందపడి తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.ఏసుతో పాటు అతని కొడుకు రమేష్ మరో ముగ్గురు సైతం వంట చెరుకు కోసం వెళ్లారు. మిగిలిన నలుగురుకి ఎటువంటి గాయాలు కాలేదు గుట్ట దిగి కిందకి వచ్చి స్థానికులకు సమాచారం అందించడంతో స్థానికులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాగా పోలీసులు సంఘటన స్థలానికి ఇప్పటివరకు చేరుకోలేదు మృత మృతదేహాన్ని కిందకు తీసుకొచ్చేందుకు కుటుంబ సభ్యులు, స్థానికులు జంకుతున్నారు .మందు పాత్రలు ఇంకా ఏమైనా ఉన్నాయేమో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పేదలను విస్మరించిన బిఆర్ఎస్

- ఇంకా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం,జూన్3 (ప్రజా మంటలు):
పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేస్తే తాము దానిని నాశనం చేసాం అన్న విధంగా కెసిఆర్ తదితరులు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా మని మంత్రి అన్నారు. ఆయన సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పర్యటించిన సందర్భంగా ఈ విషయం తెలిపారు. రూ. 22.5 వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కట్టినవి కూడా చేతికి ఇవ్వలేదని అన్నారు. అహంకారం, కల్లబొల్లి మాటలతో కాలాన్ని నెట్టుకొచ్చిందన్నారు. పేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి.. ప్రయోజనాలు కలిగించలేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. రూ. ఇరవై రెండున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు. ప్రధాన ప్రతి పక్షం కల్లబొల్లి మాటలు మాట్లాడితుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు.

# లోక్‌సభ ఫలితాలపై బిజెపిలో ఉత్కంఠ

## పది స్థానాలు గెలుస్తామన్న ధీమా

హైదరాబాద్,జూన్3 (ప్రజా మంటలు):
లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ బీజేపీ భారీ అంచనాలు పెట్టుకుంది. రేపే లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు కమలం పార్టీ శిక్షణను ఇచ్చింది. కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచనలు చేస్తున్నారు. డబుల్ డిజిట్ స్థానాలను దక్కించుకుంటామని బీజేపీ ధీమాలో ఉంది. తెలంగాణ బీజేపీలో ఎగ్జిట్ పోల్స్ ఉత్సాహం నింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 20 శాతం ఓట్లతో బీజేపీ 4 స్థానాలు గెలిచింది. సిట్టింగ్ స్థానాలతో పాటు.. మరో అరడజను సీట్లను గెలుచుకుంటామని బీజేపీ తెలిపింది. సిట్టింగ్ స్థానాలతో పాటు.. అదనంగా ఒక్క స్థానం గెలిచినా తమకు బోనసేనని బీజేపీ చెబుతోంది. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ కావడంతో పార్టీల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ కంటే ముందు ఉంటామా.. లేదా? అన్న టెన్షన్‌లో బీజేపీ.. ఎక్కడ బీజేపీ ముందుకెళుతుందోనన్న టెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీలున్నాయి. సర్వేలు కూడా కాస్త బీజేపీకే అనుకూలంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో టెన్షన్ ప్రారంభమైంది. అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అగ్రస్థానంలో ఉంటుందని సర్వేలు చెప్పడం ఆ పార్టీకి ఇబ్బందికర పరిణామం. పైగా ప్రభుత్వంపై పల్లెల్లో వ్యతిరేకత ప్రారంభమైందన్న వార్తలు సైతం ఆ పార్టీని గందరగోళంలోకి నెట్టేస్తున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి అనుచరుడు నరేష్ దారుణ హత్య



జగిత్యాల జిల్లా ప్రతినిధి జూన్ 03 (ప్రజామంటలు):
కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి అనుచరుడు నరేష్ దారుణ హత్య నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడైన ధర్మారం మండలం కటికెనపల్లికి చెందిన రేండ్ల నరేష్ ఆదివారం అర్ధ రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. తీవ్ర గాయాలైన నరేష్ ను హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నరేష్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు.

# నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

- పదిరోజులుగా అదేనీటిని తాగి పట్టణ ప్రజలు
- తప్పిపోయిన ఆవుల వంశీ బాడీగా గుర్తింపు
- ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్న కెటిఆర్



నల్లగొండ,జూన్3 (ప్రజా మంటలు):
నల్లగొండ మున్సిపాలిటీలోని 11 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. హనుమాన్ నగర్‌కు చెందిన ఆవుల వంశీగా గుర్తించారు. అతడు పది రోజుల క్రితం నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైయింది. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నా డా? లేక ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడా అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, ఇదే నీళ్లను గత పది రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగుతున్నారు. కలుషిత నీటిని 10 రోజుల నుంచి వాడామని తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం నాగార్జునసాగర్‌లో ఎండల తాకిడితో.. దాహం తీర్చుకోవడానికి ఒకదాని వెంట ఒకటి మినీ ట్యాంకులోకి దిగిన కోతులు అందులోనే ప్రాణాలొదిలిన వైనం బయటపడిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్‌లో మృతదేహం లభించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు.కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు.. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు.. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి.. నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండిపడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగిపోకముందే.. కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం.. అదే నిర్లిప్తత.. కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు.మిషన్ భగీరథ పథకంతో.. దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే.. కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే? జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# బెంగళూరు పోలీసుల అదుపులో నటి హేమ

## రేవ్ పార్టీ కేసులో అరెస్ట్ చేసినట్లు సమాచారం



హైదరాబాద్, జూన్ 3 (ప్రజా మంటలు):
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అయితే హేమను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరో వైపు.. మంగళవారం నాడు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూతెలుగువారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారం దరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## అదుపుతప్పి దూసుకెళ్లిన బస్సు



ఆదిలాబాద్,జూన్ 3 (ప్రజా మంటలు):
ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన జిల్లాలోని భీంపూర్ మండలంని అర్లి-ఇందూర్‌పల్లి మార్గంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. రోడ్డు గుంతలుగా మారడం వల్లే బస్సు అదుపు తప్పడానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. కాగా, తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మామిడికాయల బస్తాల మాటున గంజాయి

## మణుగూరులో పట్టుకున్న పోలీసులు



భద్రాద్రికొత్తగూడెం,జూన్3 (ప్రజా మంటలు):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో 477 కిలోల గంజాయిని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. మామిడి కాయల బస్తాల్లో దాచి తరలిస్తుండగా తనిఖీలు చేపట్టి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని తెలిపారు. గంజాయిని ఆంధ్రాలోని డొంకరాయి నుంచి తెలంగాణలోని జహీరాబాద్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయి తరలిస్తున్న చెరుకుపల్లి శ్రీకాంత్, అర్జున్, సునీల్ కుమార్, నాగరాజు, సృజన్‌లను అదుపులోకి తీసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఏపీ నుంచి తెలంగాణలోని జహీరాబాద్‌కు ఓ ట్రాలీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 1.19 కోట్లు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మైలార్‌దేవ్ పల్లిలో విషాదం

## గోడకూలి ఇద్దరు చిన్నారుల మృతి



హైదరాబాద్, జూన్3 (ప్రజా మంటలు):
మైలార్ దేవ్‌పల్లి బాబుల్ రెడ్డి నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. గోడకూలి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. మరో ముగ్గరికి గాయాలయ్యాయి. ఉదయం 10 గంటల సమయంలో ఘటన చోటు చేసుకుంది. బీహార్, ఒడిశాకు చెందిన పలు కుటుంబాలు బాబుల్ రెడ్డి నగర్‌లో నివాసముంటున్నాయి. స్థానికంగా కంపెనీలో సదరు కార్మికులంతా పనిచేస్తున్నారు. ఆయా కుటుంబాలకు చెందిన చిన్నారులు ఇంటి ముందు ఆడుకుంటుండగా గోడ ఒక్కసారిగా కూలిపోయింది. కూలిన గోడ శిథిలాల కింద చిక్కుకుని ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో.. ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన చిన్నారులు నూర్జాన్, ఆసిఫ్ పర్వీన్ గా గుర్తించారు. ప్రమాద సమాచారం తెలుసుకుని మైలార్ దేవుపల్లి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. శిథిరాల కింద చిక్కుకున్న చిన్నారులను వెలికి తీసి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నాణ్యత లేకుండా నిర్మించిన గోడే ప్రమాదానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. రాత్రి కురిసిన చిన్న వర్షానికి గోడ తడిసి కూలిపోయింది. చిన్నారుల మృతితో వారి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com